గతంలో జీరో.. ఇప్పుడు రూ.4,643 కరెంట్ బిల్లు

నెల్లికుదురు, ఏప్రిల్ 9: కరెంట్ బిల్లు గతంలో ప్రతి నెల 200 యూనిట్లలోపు విని యోగించడంతో జీరో బిల్లు వచ్చేది. ఈనెల ఒక్కసారిగా 500 యూనిట్లకుగాను రూ. 4,643 బిల్లు వచ్చింది. ఈ ఘటన మండ లంలోని నైనాల గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన పెరుమాండ్ల విజయలక్ష్మీ పేరుతో ఈనెల కరెంట్ బిల్ 500 యూని ట్లకు రూ.4,643 రావడంతో ఆందోళన చెందారు. ఇదేమిటని విద్యుత్ అధికారు లను ప్రశ్నిస్తే కరెంట్ మీటర్ రిపేరులో ఉండొచ్చని, కానీ ప్రస్తుతం బిల్లు చెల్లిస్తే కొత్త మీటర్ అమర్చుతామని, సమస్య పరిష్కార మవుతుందని చెబుతున్నారు. జీరో బిల్లు వచ్చే సర్వీస్‌కు రూ.వేలల్లో బిల్లు రావడం విద్యుత్ శాఖ అధికారుల నిర్వాహకమేనని ఆరోపిస్తున్నారు.

స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీ

తొర్రూరు, ఏప్రిల్ 9: తొర్రూరు పట్టణం లోని ఆర్టీసీ డిపో సమీపంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణంలోని పీఎస్ఆర్ ప్రైవేట్ స్కూల్‌కు చెందిన బస్సును వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ సమయంలో స్కూల్ బస్సులో ఐదుగురు విద్యార్థులు మాత్రమే ఉండగా ఎలాంటి గాయాలు కాలేదు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 9 : జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా వైద్య ఆరో గ్యశాఖ రవిరాథోడ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణీల నమోదు, గర్భిణీల నాలుగు చెకప్‌లకు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేయించాలన్నారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్‌లను అన్నింటినీ ఆన్‌లైన్‌లో చేయించాలన్నారు. పుట్టిన దగ్గర నుంచి ఐదేళ్ల పిల్లలందరికీ టీకాలు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. 30 ఏళ్లు పైబడిన వారం దరూ బీపీ, షుగర్, కేన్సర్ పరీక్షలు చేయిం చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ ప్రమీల, నాగేశ్వరరావు, సారంగం, రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన

గార్ల, ఏప్రిల్ 9: మండల పరిషత్ కార్యా లయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు లను బుధవారం అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో పరిశీలించారు. ఆన్‌లైన్ త్వరగా చేయాలని, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచా యతీ కార్యదర్శి కిషన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఇక్కడ దరఖాస్తు.. ఖమ్మంలో మంజూరు

- రేషన్‌కార్డు విషయంలో గందరగోళం
- అధికారుల పొంతన లేని సమాధానాలు
- అయోమయంలో నర్సింహులపేట లబ్ధిదారు

నర్సింహులపేట, ఏప్రిల్ 9: ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవడంతో కొత్త రేషన్‌కార్డు మంజూరైందని తెలిసి సంతోషం వ్యక్తం చేశాడు. ఆన్‌లైన్‌లో రేషన్‌కార్డు వివ రాలు చూడగా ఖమ్మం జిల్లా ఉండటంతో అవాక్కయ్యాడు. మండల కేంద్రానికి చెందిన నీరుడు సమ్మయ్యకు 2018లో వివాహమైంది. తల్లిదండ్రుల కార్డు నుంచి అతడి పేరు తహ సీల్దార్ కార్యాలయంలో తొలగింపజేసుకున్నాడు. ఆ తర్వాత ప్రజాపాలన కార్యక్రమంలో కొత్త రేషన్‌కార్డు కోసం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో భార్య, ముగ్గురు పిల్లల పేరుతో దరఖాస్తు చేసుకున్నాడు. కానీ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో కార్డు నంబర్ 365416002642గా ఉందని, అదే గ్రామానికి చెందిన రేషన్ షాపు నంబర్ 30822లో మంజూరైందని చెబుతున్నాడు. ఈ విషయంపై రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌ను సంప్రదించగా తమకు సంబంధం లేదని, ఆన్‌లైన్‌లో వివరాలు తాము నమోదు చేయలేదని, కార్డు అక్కడ ఎలా మంజూరైందో తమకు తెలియదని నిర్ల క్ష్యంగా సమాధానం చెబుతున్నారని సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. తాను బీఈడీ చదువుకున్నానని, ప్రస్తుతం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు

తహసీల్దార్ ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న సమ్మయ్య

చేసుకోవాలంటే రేషన్‌కార్డు ఇక్కడ లేదని, ఆదాయ ధ్రువీ రణ పత్రం రావడం లేదని వాపోయాడు. ఆన్‌లైన్‌లో తప్పుగా నమోదు చేసి తనను ఇబ్బందులకు గురిచేస్తున్నా రని చెప్పాడు. ఈ విషయంపై తహసీల్దార్ నాగారాజును వివరణ కోరగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో ఆన్‌లైన్ చేశారని, మీ సేవలో చేసుకున్న దరఖాస్తులు మాత్రమే తమ పరిధిలోకి వచ్చా యని తెలిపారు. ఎంపీడీవో యాకయ్యను వివరణ కోరగా ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయడం జరిగిందని, రేషన్ కార్డుల వివరాలు రెవెన్యూ కార్యాలయానికి పంపా మని చెప్పారు. రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసు కుంటే పరిశీలించి రేషన్‌కార్డు మార్పునకు అవకాశం ఉంటే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

- రామవరంలో శంకుస్థాపన చేసిన విప్ రామచంద్రూనాయక్
- 'నమస్తే' కథనానికి స్పందన

దంతాలపల్లి/మరిపెడ, ఏప్రిల్ 9: మండ లంలోని రామవరంలో విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభిం చారు. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ గ్రామంగా ఎంపికై నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టలేదు. దీనిపై మార్చి 18న 'అర్హత ఉన్నా.. పథకాలు సున్నా' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైం ది. స్పందించిన ఎమ్మెల్యే బుధవారం నియోజకవర్గంలో తొలిసారిగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థా పన చేశారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. బీరిశెట్టిగూడెం శివారు పంతులు తండా నుంచి బంజర వరకు ఐటీడీఏ నిధులు రూ.70లక్షలతో బీటీ రోడ్డు, దంతాలపల్లి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మహిళలు రూ.1కోటీ 50 లక్షల వడ్డీ లేని రుణాలు, 40మందికి కల్యా ణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు, తూర్పుతండాలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. పెద్దము ప్పారం నుంచి కుక్కడం వరకు ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి రూ.1కోటీ 50లక్షల నిధులతో బీటీ రోడ్డు, దొనకొండలో

దంతాలపల్లి: రామవరంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

జీపీ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతుండగా మహిళలు తమకు రూ.500 గ్యాస్ సబ్సిడీ రాలేదని, రుణాలు మాఫీ కాలేదని, మహిళ లకు రూ.2500 ఇవ్వకపోవడంపై ప్రశ్నించారు. తహసీల్దార్ చంద్రరాజేశ్వర్, ఎంపీడీవో వివేక్‌రామ్, ఏఎంసీ వైస్ చైర్మన్ భట్టునాయక్, పీఏసీఎస్ చైర్మన్ రాము, ఐకేపీ డీపీఎం శ్రీని వాస్, సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, బాలాజీ, సురేష్, లింగరెడ్డి, రాంరెడ్డి, సురేష్, యాకన్న, శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, రూనీపాషా పాల్గొన్నారు. మరిపెడ, చిన్నగూ డూరు మండలాల్లోని మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే పురపాలక సంఘంలోని ఆడిటోరి యంలో బుధవారం అందజేశారు. ఏపీఎం రాములు, మహిళా సంఘల వీవోలు పాల్గొన్నారు.

మేనత్త దశదిన కర్మకు వస్తూ..

- బైక్‌ను ఢీకొట్టిన కారు.. ఒకరు మృతి.. ముగ్గురికి గాయాలు
- ఎన్‌హెచ్-930పీ ప్రమాదం

బయ్యారం/గూడూరు, ఏప్రిల్ 9: ఇల్లందు - మహబూబాబాద్ ఎన్‌హెచ్-930పీపై నామాలపాడు సమీపంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెం దగా, ముగ్గురికి గాయాలయ్యాయి. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరు మండలం అయోధ్యాపురం పరిధి వాయిలుబంధం గ్రామానికి చెందిన సొక్కం నాగేశ్వరావు(43) భద్రాద్రి కొత్త గూడెం జిల్లా సారపాకలోని ఐటీసీ కంపెనీలో పనిచేస్తున్నాడు. స్వగ్రామంలో మేనత్త దశ దిన కర్మకు భార్య సునీత, కుమారుడు ప్రజ్వల్ బైక్‌పై బయల్దేరారు. ఈ క్రమంలో మహ బూబాబాద్ నుంచి కారులో ఇల్లందు వెళ్తున్న కారేపల్లికి చెందిన కారు డ్రైవర్ గుగ్గిల రామయ్య వేగంగా వచ్చి ఢీకొట్టాడు. బైక్‌పై ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, 108 వాహనంలో మహబూబాబాద్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ నాగేశ్వర్‌రావు మృతిచెందగా, సునీత పరిస్థితి విషమంగా ఉంది. ప్రజ్వల్‌కు రెండు కాళ్లు విరగ్గా, కారు డ్రైవర్ గాయాలపాలయ్యాడు. వీరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు పంపారు. నాగేశ్వర్‌రావు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. మృతుడి మామ రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

నాగేశ్వర్‌రావు (ఫైల్)

కంటతడి పెట్టి.. ఓదార్చి..

మాజీ సర్పంచ్‌కు మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ పరామర్శ

కురవి, ఏప్రిల్ 9: అప్పులబాధ తాళలేక, బంధువులతో పరాభవా నికి గురై ఆత్మహత్యకు పాల్పడిన తాజా మాజీ సర్పంచ్ భర్త గుగులోత్ కిషన్‌నాయక్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ పరామ ర్శించారు. బుధవారం మండలంలోని కాకుల బోడు తండాకు వెళ్లి కిషన్ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ గుగులోత్ కౌసల్యతోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి కంట తడి పెట్టి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. డోర్నకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బాదె నాగయ్య, మన్యు ప్యాట్ని, ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను, నెహ్రూనాయక్, అల్లూరి కిషోర్ వర్మ, భద్రు, ఎడ్ల శ్రీని వాస్‌రెడ్డి, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ నెహ్రూనాయక్, భద్రు, ఏలేందర్ ఉన్నారు.

కిషన్ నాయక్ కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

కిషన్‌నాయక్ ఆత్మహత్యకు కారకులైన ముగ్గురి రిమాండ్

కురవి మండలంలోని కాకులబోడు తండా మాజీ సర్పంచ్ భర్త గుగులోత్ కిషన్‌నా యక్ ఆత్మహత్యకు కారణమైన ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. తండా గ్రామ మాజీ సర్పంచ్ కౌంసల్య భర్త గుగులోత్ కిషన్‌నాయక్ ఈనెల 6వ తేదీన తండా పెద్ద మను షుల సమక్షంలో పంచాయితీలో మాట్లాడుతుండగా బావ బానోత్ హరియా, సోదరి భార్య హాచి, కొడుకు సుమన్ గొడవ పడ్డారు. కిషన్‌నాయక్‌ను కాళ్లతో తన్నుతూ, చెప్పు లతో కొడుతూ చావు అంటూ తిట్టడంతో అవమానం భరించలేక ఈనెల 8వ తేదీన ఉదయం 9గంటలకు తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బానోత్ సుమన్, బానోత్ హరియా, బానోత్ హచిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

మాజీ ఎంపీ కవిత పరామర్శ

గూడూరు, ఏప్రిల్ 9: మాజీ వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయ కుడు ఆరె వీరన్నను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత బుధ వారం పరామర్శించారు. అతడి తల్లి మల్లికాంబ(75) అనారో గ్యంతో బుధవారం మృతిచెం దగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ మృతురాలి పార్థివదేహం వద్ద నివా ళులు అర్పించారు. వీరన్నను పరామర్శించారు. కాగా, తొమ్మిది నెలల క్రితం వీరన్న తండ్రి కొమురయ్య కూడా అనారోగ్యంతో మృతిచెందాడు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బీరవెల్లి వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎంపీ కవిత

రూ.9.60లక్షల నగదు చోరీ

కేసముద్రం, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని మహాలక్ష్మీ ట్రేడింగ్ కంపె నీలో బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు రూ.9.60లక్షల నగదు అపహరించారు. ఎస్సై మురళీధర్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. కంపెనీ యజ మాని గార్లపాటి ప్రమోద్ ఈనెల 8న మార్కెట్‌లో మక్కజొన్నలు, మిర్చి కొను గోళ్లు రాత్రి వరకు చేపట్టారు. గాలి వాన ఉండటంతో మార్కెట్ రోడ్డులోని కంపెనీ కార్యాలయాన్ని మూసేసి కార్యాలయం వెనుక షటర్‌కు తాళం వేయకుండా ఇంటికి వెళ్లిపోయాడు. బుధవారం ఉదయం కార్యాలయానికి వెళ్లగా కొన్ని డబ్బులు బయట పడి ఉండటం, బీరువా తీసి ఉండటంతో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదు మేరకు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కంపెనీలోని సీసీ కెమెరాలను పరిశీలించగా కార్యాలయం వెనుక ఉన్న వేపచెట్టు నుంచి గుర్తు తెలియని వ్యక్తి రెండో అంతస్తులో దిగి, అక్కడి నుంచి గౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కార్యా లయానికి వచ్చి షెటర్ తీసి లోపలికి ప్రవేశించాడని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి డబ్బులు తీసుకెళ్తున్నట్లు సీసీ కెమెరాలో రికార్డు అయ్యి ఉందని, క్లూస్ టీమ్స్ ఆధారాలు సేకరించినట్లు వివరించారు.

నగదు తీసుకెళ్తున్న దుండగుడు

నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న గాదె లింగమూర్తి

జిల్లా ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 9 : నూతనంగా ఎన్నికైన మానుకోట జిల్లా ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్తిగార్డెన్స్‌లో జరిగింది. గౌరవ అధ్యక్షుడు దుంపేటి లక్ష్మణ్(రెడిన్) అధ్యక్షత వహించగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి మాట్లాడారు. నూతన అధ్య క్షుడు తోట సుభాష్, ప్రధాన కార్యదర్శి కేస సందీప్, కోశాధికారి కడుదుల రవి తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులతో రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, ఉమ్మడి వరం గల్ జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, రెడిన్ కలర్ ల్యాబ్ డైరెక్టర్లు దుంపేటి రాము, కుటుంబ భరోసా జిల్లా ఇన్‌చార్జి సింగంశెట్టి బాబురావు, పక్కిధ్దిన్ ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

నర్సింహులపేట, ఏప్రిల్ 9: ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను మండలంలోని పడమటిగూడెం గ్రామస్తులు మంగళవారం రాత్రి అడ్డుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రజలకు వాగ్వాదం జరిగింది. మైనింగ్, రెవెన్యూ, పోలీస్, అధి కారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండ లంలోని జయపురం, ముంగిమడుగు, రామన్నగూడెం, కొమ్ములవంచ నుంచి ఇసుక ట్రాక్టర్లు రాత్రి వేళల్లో వేగంగా నడుపుతుండడంతో రోడ్డుపైకి వచ్చే పరి స్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ యజమానుల నుంచి ముడుపులు తీసుకోవడం వల్లే పట్టించుకోవడంలేదని ఆరోపించారు.

అడ్డుకున్న పడమటిగూడెం గ్రామస్తులు

రోడ్డుపై నిలబడి అంచనా వేయొద్దు

- క్షేత్రస్థాయిలో తిరిగి పంట నష్టాన్ని సర్వే చేయాలి
- ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

నెల్లికుదురు/గూడూరు/కేసముద్రం, ఏప్రిల్ 9: ఇటీవల కురిసిన వడ్లగండ్ల వానతో జరిగిన పంట నష్టాన్ని అధికారులు రోడ్డుపై నిలబడి అంచనా వేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీ లించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మండలంలోని రాజులకొత్తపల్లిలో వ్యవసాయశాఖ మండల అధికారి యాస్మి న్‌తో కలిసి ఈనెల 7న అకాల వర్షంతో నేలవాలిన వరి, రాలి పోయిన మామిడికాయలను బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. సుమారుగా 75శాతం నష్టం జరిగిందన్నారు. అధికా రులు రెండు రోజుల్లో సర్వే పూర్తిచేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఏఈవో రవి, నాయిని సత్యపాల్‌రెడ్డి, కాలం లక్ష్మారెడ్డి, ఏదళ్ల యాదవరెడ్డి, గొల్లపల్లి ప్రభాకర్, భూక్యా బాలాజీ నాయక్, నరేందర్, గోవర్ధన్, రవి, క్రాంతి, కుమ్మరికుంట్ల మానేందర్ పాల్గొన్నారు. గూడూరు మండలం గన్యచక్రుతండా పరిధి నల్ల బోడుతండాకు చెందిన బాదావత్ నంద్యా నాలుగు ఎకరాల్లో వేసిన మక్కజొన్న పంటను కోసి రాసి పోయగా, రాత్రి గాలి దు మారానికి 11కేవీ విద్యుత్ వైర్లకు మంటలు చెలరేగి మక్కజొన్న

నెల్లికుదురు: రాజులకొత్తపల్లిలో పంటనష్టాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్

పంటకు మంటలు అంటుకొని దగ్ధమవడంతో రూ.2లక్షల వరకు నష్టం వాటిల్లింది. ఎమ్మెల్యే బుధవారం పరిశీలించి బాధి తుడిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గాలి వానతో కేసముద్రం మండలం పీక్లా తండా, క్యాంపు తండా, నారాయ ణపురం, కల్వల నష్టపోయిన పంటను ఎమ్మెల్యే పరిశీలించారు. ఇళ్లు కూలిన బాధితులను పరామర్శించారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్లు అంబటి మహేం దర్‌రెడ్డి, అల్లం నాగేశ్వరరావు ఉన్నారు.

గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు అందించాలి

చిన్నగూడూరు, ఏప్రిల్ 9: ప్రభుత్వం కల్లుగీత కార్మికులంద రికీ సేఫ్టీ మోకులు అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని గుండంరాజుపల్లిలో బుధవారం గీత కార్మికు లకు సేఫ్టీ మోకులపై అవగాహన కల్పించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం తొమ్మిది నెలల క్రితం ప్రారంభించిన సేఫ్టీ మోకుల పంపిణీ నత్తనడకన నడుస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం 18వేల మందికి మాత్రమే అందించిందని, ఇంకా 2లక్షల మందికి అందించాల్సి ఉంద న్నారు. 9నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 360 మంది గీత కార్మికులు తాడిచెట్టు పైనుంచి జారిపడ్డారని, వారిలో 42మంది మృతిచెం దారని వివరించారు. సంఘ జిల్లా, మండల బాధ్యులు యమ

అవగాహన కల్పిస్తున్న కల్లుగీత సంఘం నాయకుడు వెంకటేశ్వర్లు

గాని వెంకన్న, గౌరి వెంకన్న, గునిగంటి మోహన్, వెంకన్న, అశోక్, వీరన్న, రామన్న, శంకర్ ఉన్నారు.

కురవిలో ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

పెంచిన పెట్రో ధరలను తగ్గించాలి

కురవి, ఏప్రిల్ 9: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గిం చాలని సీపీఎం నాయకుడు గంధసిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గుడిసెంటర్‌లో గ్యాస్ సిలిండర్‌తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో పదేళ్లుగా పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అనేక పన్నులు విధిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. ధరలు తగ్గించకుంటే దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చ రించారు. సీపీఎం గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య, నాయకులు బానోత్ దేవ, బానోత్ మాలు, సిరియా, నారాయణ, రవిచంద్ర, వెంకన్న, భీమా, హనుమంతు, బాబు, మురళి, గణి పాల్గొన్నారు.

రైతు డిక్లరేషన్ అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

కేసముద్రం, ఏప్రిల్ 9: రాహుల్ గాంధీ సమక్షంలో వరంగల్‌లో చేసిన రైతు డిక్లరేషన్‌ను అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను సంద ర్శించి మిర్చి, మక్కజొన్న రైతులను సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఆయన మాట్లాడుతూ రైతులు మిర్చికి ధర లేక, పెట్టిన పెట్టు బడి రాక అప్పుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది రూ.23వేలు పలికిన మిర్చి ఈసారి రూ.13వేలు ఉండటంతో నష్టాన్ని మిగిల్చిందని తెలిపారు. మిర్చి క్వింటాల్‌కు రూ.25వేలు చెల్లించి ఆదుకోవాలన్నారు. కొత్తపల్లి రవి, పైండ్ల యాకయ్య, ఆవుల కట్టయ్య, కందాల రంగయ్య, మల్లేశ్ ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు

చిల్కోడు శివారులో బొప్పాయి నేలమట్టం

డోర్నకల్, ఏప్రిల్ 9: మండలంలో మంగళ వారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించాయి. చిల్కోడు శివారులో కౌలు రైతు రాజా రామ్‌కు చెందిన రెండు ఎకరాలు బొప్పాయి నేల మట్టమైంది. కొను గోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం, కల్లాల్లోని మిర్చి తడవకుండా రైతులు అప్రమత్తమై టార్పాలిన్లు, పట్టాలు కప్పుకున్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నెల్లికుదురు, ఏప్రిల్ 9: వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలను సర్వే చేసి బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ స్థానిక కార్యాలయంలో బుధవారం విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 7న మండల వ్యాప్తంగా తీవ్ర వడగండ్ల వాన కురిసి వరి, మక్కజొన్న, మామిడి తోటలు వర్షార్పణం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంటనష్టాన్ని అధికారులతో సర్వే చేయించి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బత్తిని అనిల్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు బానోత్ భీముడు, నాయకులు పులి రామచంద్రు, వీరగాని మల్లేశం, ఎడ్ల మహేశ్ పాల్గొన్నారు.

విద్యుత్‌పై జాగ్రత్తలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 9 : ఈదురుగాలులు, భారీ వర్షాల ప్రభావంతో వినియోగదారులు విద్యుత్‌పై జాగ్రత్తల